| మార్కు సువార్త 3వ అధ్యాయము | | Mark Chapter 3 |
|---|---|---|
| ఆయన సమాజమందిరమునకు మరల వెళ్ళినప్పుడు అక్కడ ఊచచెయ్యిగల వాడు ఒకడుండెను. | 1 | And he entered again into the **synagogue**; and there was a man there which had a withered hand. Matt 12:9, Luke 6:6 |
| అక్కడనున్నవారు ఆయన మీద నేరము మోపదలచి విశ్రాంతి దినము వాడిని ఆయన స్వస్థపరచునేమో యని ఆయనను కనిపెట్టుచుండిరి. | 2 | And they watched him, whether he would heal him on the sabbath day; that they might accuse him. |
| ఆయన "నీవు లేచి మధ్యను నిలువుము" అని ఊచచేయి గల వానితో చెప్పి, | 3 | And he saith unto the man which had the withered hand, *Stand forth.* |
| అక్కడనున్న వారిని చూచి- "విశ్రాంతి దినమున మేలు చేయుట ధర్మమా, కీడుచేయుట ధర్మమా? ప్రాణ రక్షణ ధర్మమా, ప్రాణ హత్య ధర్మమా?" అని అడిగెను. | 4 | And he saith unto them, *Is it lawful to do good on the sabbath days, or to do evil? to save life, or to kill?* But they held their peace. |
| అందుకు వారు ఊరకుండిరి. ఆయన వారి హృదయ కాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని కలయజూచి "నీ చెయ్యి చాపుము" అని ఆ మనుష్యునితో చెప్పెను. అతడు తన చెయ్యి చాపగా అది బాగుపడెను. | 5 | And when he had looked round about on them with anger, being grieved for the hardness of their hearts, he saith unto the man, *Stretch forth thine hand.* And he stretched it out: and his hand was restored whole as the other. |
| పరిసయ్యులు వెలుపలికి పోయి, వెంటనే హేరోదీయులతో కలుసుకొని ఆయననేలాగు సంహరింతుమాయని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి. | 6 | And the Pharisees went forth, and straight-way took counsel with the Herodians against him, how they might **destroy** him. Matt 12:14, Luke 6:11, John 5:18, 10:39, 11:53 |
| యేసు తన శిష్యులతో కలసి సముద్రమునొద్దకు వెళ్ళగా గలిలయ నుండి వచ్చిన గొప్ప జనసమూహము ఆయనను వెంబడించెను. | 7 | But Jesus **withdrew** himself with his disciples to the sea: and a great **multitude** from Galilee followed him, and from Judaea, Matt 10:23, Matt 12:15, Matt 14:13, Mark 6:32, Luke 9:10, John 6:1 Matt 4:25 |
| ఆయన ఎన్నో గొప్ప కార్యములను చేయుచున్నాడని విని జనులు యూదయ నుండియు, యెరూషలేము నుండియు, ఇదూమయ నుండియు, యోర్దాను అవతలి నుండియు తూరు సీదోను అను పట్టణ ప్రాంతములనుండియు ఆయన యొద్దకు గుంపులు, గుంపులుగా వచ్చిరి. | 8 | And from Jerusalem, and from Idumaea, and from beyond Jordan; and they about Tyre and Sidon, a great multitude, when they had heard what great things he did, came unto him. |
| జనులు గుంపులుగానుండి అక్కడప్రదేశమంతయుఇరుకుగా నున్నందున, ఆయన తనకొక దోనె సిద్ధపరచవలసినదిగా తన శిష్యులకు చెప్పెను. | 9 | And he spake to his disciples, that a small ship should wait on him because of the multitude, lest they should throng him. |
| ఆయన అనేకులను స్వస్థపరచెను గనుక రోగపీడితులైన వారందరు ఆయనను ముట్టుకొనవలెనని ఆయన మీద పడుచుండిరి | 10 | For he had healed many; insomuch that they pressed upon him for to touch him, as many as had plagues. |
| అపవిత్రాత్మలుపట్టినవారు ఆయననుచూడగానే ఆయన యెదుట సాగిలపడి- నీవు దేవుని కుమారుడవని చెప్పుచూ కేకలు వేసిరి. | 11 | And **unclean** spirits, when they saw him, fell down before him, and cried, saying, Thou art the Son of God. Matt 12:22 |
| తన్ను ప్రసిద్ధి చేయవద్దని ఆయన అందరికిని ఖండితముగా ఆజ్ఞాపించెను. | 12 | And he straitly charged them that they should not make him known. |
| ఆయన కొండయెక్కి తన కిష్టమైన వారిని కొందరిని పిలువగా వారాయన వద్దకు వచ్చిరి. | 13 | And he goeth up into a **mountain**, and **calleth** unto him whom he would: and they came unto him. Matt 5:1, Luke 9:28, John 6:3, 15 Matt 10:1, Mark 6:7, Luke 6:13, 9:1 |
| వారు తనతో ఉండునట్లును, దయ్యములను వెళ్ళగొట్టు అధికారము గలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని | 14 | And he **ordained** twelve, that they should be with him, and that he might send them forth to preach, Matt 10:2-4, Luke 6:13-16. |
| ఆయన పన్నెండుమందిని నియమించెను. వారెవరనగా | 15 | And to have power to heal sicknesses, and to cast out devils: |
| ఆయన పేతురను పేరు పెట్టిన సీమోను, | 16 | And Simon he surnamed Peter; |
| జెబెదయి కుమారుడగు యాకోబు, అతని సహోదరుడగు యోహాను, వీరిద్దరికి ఆయన బోయనేర్గెసు (ఉరుముకు పుత్రులు) అని పేరు పెట్టెను. | 17 | And James the son of Zebedee, and John the brother of James; and he surnamed them Boanerges, which is, The sons of thunder: |
| అంద్రెయ, ఫిలిప్పు, బర్తొలొమయి, మత్తయి, తోమా, అల్ఫయి కుమారుడగు యాకోబు, తద్దయి, కనానీయుడైన సీమోను | 18 | And Andrew, and Philip, and Bartholomew, and Matthew, and Thomas, and James the son of Alphaeus, and Thaddaeus, and Simon the [a] Canaanite, |

| | | |
|---|---|---|
| ఆయనను అప్పగించిన ఇస్కరియోతు యూదా అను వారు. ఆయన ఇంటిలోనికి వచ్చినప్పుడు | 19 | And Judas Iscariot, which also betrayed him: and they went into an house. |
| జనులు మరలా గుంపులుగా వచ్చియున్నందున వారికి భోజనము చేయుటకు కూడా వీలులేక పోయెను. | 20 | And the multitude cometh together again, so that they could not so much as eat bread. |
| ప్రజలలో కొందరు ఆయనకు మతి చలించినదని చెప్పగా దానిని విని ఆయన యింటివారు ఆయనను తీసికొని పోవుటకు వచ్చిరి. | 21 | And when his friends heard of it, they went out to lay hold on him: for they said, He is beside himself. |
| యెరూషలేమునుండి వచ్చిన శాస్త్రులు, ఆయనకు బయల్జెబూలు దయ్యము పట్టినది గనుక దయ్యాల రాజు అధికారముతో ఆయన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడు అని చెప్పగా, | 22 | And the scribes which came down from Jerusalem said, He hath **Beelzebub**, and by the prince of the devils casteth he out devils. 2nd Kings 1:2, Matt 9:34, Matt 10:25, Matt 12:24, Luke 11:15 |
| ఆయన వారిని తన యొద్దకు పిలిచి ఉపమాన రీతిగా వారితో - "సాతాను సాతానునేలాగు వెళ్ళగొట్టును? | 23 | And he called them unto him, and said unto them in parables, *How can Satan cast out Satan?* |
| ఒక రాజ్యము తనకు తానే విరోధముగా వేరుపడిన యెడల ఆ రాజ్యవ.ు నిలువనేరదు. | 24 | *And if a kingdom be divided against itself, that kingdom cannot stand.* |
| ఒక యిల్లు తనకు తానే విరోధముగా వేరుపడిన యెడల ఆ యిల్లు నిలువనేరదు. | 25 | *And if a house be divided against itself, that house cannot stand.* |
| సాతాను తనకు తానే విరోధముగాలేచి వేరుపడిన యెడల వాడునిలువలేక కడతేరును. | 26 | *And if Satan rise up against himself, and be divided, he cannot stand, but hath an **end**.* |
| ఒకడు బలవంతుడైన వాని యింటిలో కన్నము వేయదలచిన యెడల ముందు ఆ బలవంతుని బంధించవలెను అప్పుడే అతని యింటిని దోచుకొనగలడు. | 27 | *No man can enter into a strong man's house, and spoil his goods, except he will first bind the strong man; and then he will spoil his house.* |
| సమస్త పాపములును మనుష్యులు చేయు దూషణలును క్షమించబడును గాని | 28 | *Verily I say unto you, All sins shall be **forgiven** unto the sons of men, and blasphemies wherewith soever they shall blaspheme:* Matt 12:31, Luke 12:10, 1st John 5:16 |
| పరిశుద్ధాత్మ విషయము దూషణచేయు వాడెన్నటికిని క్షమింపబడక శాశ్వతమైన నిత్య పాపము చేసిన వాడుగా పరిగణింపబడును" అని చెప్పెను. | 29 | *But he that shall blaspheme against the **Holy** Ghost hath never forgiveness, but is in danger of eternal damnation.* Matt 12:31, Acts 7:51, Heb 6:4, 10:26 |
| శాస్త్రులు ఆయనకు దయ్యముపట్టినదనిన కారణముగా ఆయన వారితో ఇట్లు చెప్పవలసివచ్చెను. | 30 | Because they said, He hath an unclean spirit. |
| యేసు తల్లియు సహోదరులును వచ్చి బయట నిలిచి ఆయనను పిలువనంపిరి, | 31 | There came then his **brethren** and his mother, and, standing without, sent unto him, calling him. Matt 12:46, Matt 13:55, Mark 6:3, Luke 8:19, John 2:12, John 7:3, 5, Acts 1:14, 1st Cor 9:5, Gal 1:19 |
| జనులుగుంపులుగుంపులుగా చుట్టూ వున్నందున ఒకడు వచ్చి-యేసు తల్లియు సోదరులును వచ్చి వెలుపల ఆయన కొరకు వేచియున్నారని చెప్పగా, | 32 | And the multitude sat about him, and they said unto him, Behold, thy mother and thy brethren without seek for thee. |
| ఆయన- "నా తల్లి నా సహోదరులు ఎవరు ?" అని | 33 | And he answered them, saying, *Who is my mother, or my brethren?* |
| తన చుట్టూ వున్న వారిని కలయ జూచి "వీరే నా తల్లి నా సహోదరులు, | 34 | And he looked round about on them which sat about him, and said, *Behold my mother and my brethren!* |
| దైవ చిత్తము చొప్పున జరిగించువారే నా సహోదరు<br>డును, సహోదరియు నా తల్లియు" అని చెప్పెను. | 35 | *For whosoever shall do the will of God, the same is my brother, and my sister, and mother.* |